'మీ సేవ'లకు అంతరాయం

- రోజులో గంటల తరబడి పనిచేయని సైట్
- విసుగు చెందుతున్న ప్రజలు

మహబూబాబాద్, ఫిబ్రవరి 3 (నమస్తే తెలంగాణ) : గత వారం రోజుల నుంచి 'మీ సేవ'లకు తీవ్ర అంతరాయం ఏర్పడుతున్నది. రోజులో గంటల సైట్ పనిచేయకపోవడంతో వివిధ పనుల కోసం వచ్చిన ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. గంటల తరబడి వేచిచూసి, విసిగి చెంది తిరిగి వెళ్తున్నారు. జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీ, విద్యుత్, ధరణి, ఈ-పాస్‌కు సంబంధించిన సేవలన్నీ మొరాయిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత క్యాష్ లెస్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇది ఒక రకంగా మీ సేవ సేవలకు ఇబ్బందిగా మారింది. వినియోగదారుడు తన సెల్ ఫోన్ నుంచి క్యూఆర్ కోడ్‌కు స్కాన్ చేస్తేనే డబ్బులు వినియోగదారుడి ఖాతా నుంచి కట్ అవుతున్నాయి. చెల్లింపులు మాత్రం జరగడం లేదు. దీంతో మీ సేవ నిర్వాహకులకు, వినియోగదారుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. కట్ అయిన డబ్బులు తిరిగి మీ ఖాతాలో 24 గంటల్లో జమ అవుతాయని చెప్పినా ప్రజలు వినకుండా గొడవ పడుతున్నారు. నగదు ఇచ్చినప్పుడే సేవలు బాగున్నాయని, నగదు రహిత సేవలతో అనేక ఇబ్బందులు పడుతున్నామని వినియోగదారులు చెబుతున్నారు. ఇప్పటికైనా మీ సేవలో అంతరాయం లేకుండా సేవలు అందించేలా ప్రభుత్వ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పంపిణీ చేసిన పరీక్ష ప్యాడ్స్ చూపిస్తున్న విద్యార్థులు

విద్యతోనే బంగారు భవిష్యత్

ఇనుగుర్తి, ఫిబ్రవరి 3 : విద్యతోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్ ఉంటుందని బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో 1993-94 పదో తరగతి పూర్వవిద్యార్థులు పాఠశాలలోని సరస్వతి విగ్రహం వద్ద వసంత పంచమిని పురస్కరించుకొని పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం మహేందర్‌రెడ్డి పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, , పెన్నులు అందజేశారు. గత ఆరేళ్లుగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌తోపాటు పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేస్తున్న మహేందర్‌రెడ్డిని ఉపాధ్యాయ బృందం అభినందించింది. కార్యక్రమంలో పోతుల ప్రేమ్‌చందర్, అనుమాండ్ల యాకూబ్‌రెడ్డి, కొలిపాక నారాయణ, ఎండీ అమీర్, రమేశ్, సామల వెంకన్న, బైసా ఉపేందర్, నాగేంద్రాచారి పాల్గొన్నారు.

వెన్నారంలో మాట్లాడుతున్న డీఈ విజయ్ కుమార్

మోటర్లకు కెపాసిటర్లు బిగించుకోవాలి

డోర్నకల్ : విద్యుత్ మోటర్లకు కెపాసిటర్లు బిగించుకోవాలని డీఈఈ విజయ్‌కుమార్ అన్నారు. సోమవారం వెన్నారం గ్రామంలో విద్యుత్ వినియోగదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ మోటర్లకు నాణ్యమైన కరెంటు తీగలను వాడాలన్నారు. కెపాసిటర్ల బిగించుకుంటే 15శాతం విద్యుత్ ఆదా అవుతుందన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ఎర్త్ వైర్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ టెక్నికల్ పెద్దిరాజు, ఏఈ కిరణ్, జేఎల్ఎం భాస్కర్ , రైతులు పాల్గొన్నారు.

మూడు గడ్డివాములు దగ్ధం

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 3 : కురవి మండల పరిధిలోని చీకటిచింతలతండాలో సోమవారం సాయంత్రం మూడు గడ్డివాములు దగ్ధమయ్యాయి. స్థానికులు, బాధితుల కథనం ప్రకారం.. చీకటిచింతలతండాకు చెందిన ముగ్గురు అన్నదమ్ములు బోడ శంకర్, సుక్యా, వీరన్న తండా శివారులో వరుసగా మూడు గడ్డివాములు పెట్టారు. సోమవారం సాయంత్రం ప్రమాద వశాత్తుగా నిప్పంటుకొని గడ్డివాములు కాలిపోయాయి. సుమారు రూ.80వేల నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరారు.

అయితే ఓకే!

తెల్లవారు జామున ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్

సొమ్ము ఇచ్చుకో.. ఇసుక తోలుకో..

- కొంతమంది అధికారుల తీరిది..
- ఆకేరు వాగులో రాత్రి అయితే ఇసుక జాతరే..
- కొంతమంది లీడర్లే మధ్యవర్తులుగా..
- ట్రాక్టర్‌కు నెలకు రూ.10 వేల చొప్పున వసూలు!

నర్సింహులపేట, ఫిబ్రవరి 3 : ఆకేరు వాగులో ఇసుక అక్రమ రవాణా 'మూడు పువ్వులు.. ఆరు కాయలు' అన్నచందంగా జోరుగా సాగుతున్నది. పట్టించుకునే వారు లేకపోవడంతో కొందరు అక్రమార్కులు వాగును యథేచ్ఛగా తోడేస్తూ అడ్డగోలుగా సొమ్ము చేసుకుంటున్నారు. రాత్రి సమయంలో ఆకేరు వాగు పరిసరాలు ఇసుక ట్రాక్టర్లతో జాతరను తలపిస్తున్నా అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లకు జరిమానా విధించినా, మళ్లీ అదేతంతు కొనసాగిస్తున్నారని చెబుతున్నారు. 'సొమ్ము ఇచ్చుకో.. ఇసుక తోలుకో..' అన్నట్లుగా కొందరు అధికారులు సొమ్ములు ఇచ్చిన నాయకుల ట్రాక్టర్లను వదిలేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొంతమంది లీడర్లు మధ్యమర్తులుగా వ్యవహరిస్తూ ట్రాక్టర్‌కు నెలకు రూ.10వేల చొప్పున వసూలు చేస్తున్నట్లు తెలుస్తున్నది. నర్సింహులపేట మండలంలోని కౌసల్యదేవిపల్లి, రామన్నమగూడెం, జయపురం, ఫకీరతండా గ్రామ శివారు నుంచి ఇసుక అక్రమ రవాణా చేస్తున్నా సంబంధిత అధికారులు అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో ఇసుక అక్రమ రవాణాకు బ్రేక్‌లు వేసేందుకు ట్రెంచ్ కొట్టగా, వాటిని మూసేసి రాత్రిళ్లు దందా నడిపిస్తున్నారు. ఆకేరు వాగులోకి ట్రాక్టర్లు వెళ్లకుండా జేసీబీలతో దారుల్లో కందకాలు తీయిస్తుంటే, రాత్రికి రాత్రే కొత్త దారులు ఏర్పాటు చేస్తున్నారు. కౌసల్యదేవిపల్లి, రామన్నగూడెం, ఫకీరతండా శివారు బొడ్డితండా వద్ద ఆకేరువాగులోకి ట్రాక్టర్లు వెళ్లకుండా కందకాలు తీయగా, అక్రమార్కులు వాటిని పూడ్చివేసి దర్జాగా ఇసుక రవాణా చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. కొంత మంది అధికారులు, నాయకుల అండదండలతో ట్రాక్టర్లు దిగబడకుండా రాళ్లువేసి మట్టిరోడ్డు వేస్తున్నా, సంబంధిత అధికారులు మమూళ్ల మత్తులో పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ఇసుక అక్రమ రవాణా చేసే కొందరు కౌసల్యదేవిపల్లి ఆకేరువాగు వద్ద రైతులకు సంబంధించి మోటర్ స్టార్టర్లను అపహరించినట్లు రైతులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. భారీ వర్షాల కారణంగా చెక్‌డ్యాంలు కొట్టుకపోవడంతో వాగులో ఉన్న కొద్దోగొప్పో నీటితో పంటలు పండించే అవకాశం లేకుండా ఇసుక తరలిస్తున్నారని, దీంతో భూగర్భ జలాలు అడుగంటిపోయే అవకాశం ఉందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ రవాణాను అడ్డుకోవాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయంపై తహసీల్దార్ నాగరాజు మాట్లాడుతూ.. ఇసుక అక్రమ రవాణాపై నిఘా ఏర్పాటు చేశామని, చర్యలు తీసుకుంటామని చెప్పారు.

వేరుశనగ కోసం ఎగబడిన జనం

కేసముద్రం, జనవరి 3 : మార్కెట్‌కు విక్రయానికి వచ్చిన వేరుశనగను కొనుగోలు చేయడానికి జనం ఎగబడ్డారు. ఒకప్పుడు రైతులు గ్రామాల్లో వందల ఎకరాల్లో వేరుశనగను సాగు చేసేవారు. పంట చేతికి రాగానే తెంపడానికి వెళ్లిన కూలీలు కొంత కాయను ఇంటికి తెచ్చుకొని గృహ అవసరాలకు వినియోగించేవారు. అయితే ప్రస్తుతం పంట దిగుబడి తగ్గింది. పెట్టిన పెట్టుబడి కూడా రాకపోవడంతో రైతులు సాగు విస్తీర్ణాన్ని పూర్తిగా తగ్గించారు. ఎకరానికి సుమారు 10 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా కేవలం 4 క్వింటాళ్లు మాత్రమే వస్తున్నది. ఆర్థికంగా నష్టం వస్తుండడంతో రైతులు వేరుశనగా సాగు చేయడం లేదు. దీంతో గ్రామాల్లో ప్రజలకు తినడానికి కూడా వేరుశనగ లభించడం లేదు. ఈ నేపథ్యంలో సోమవారం కేసముద్రం మార్కెట్‌కు వేరుశనగ విక్రయానికి రాగా, విషయం తెలుసుకున్న స్థానిక ప్రజలు కొనుగోలు చేయడానికి ఎగబడ్డారు. మార్కెట్‌లో క్వింటాలు వేరుశనగ రూ.5659 ధర పలుకగా, ప్రజలు పోటీపడి క్వింటాలు రూ.7వేల చొప్పున ఖరీదు చేశారు. సాగు విస్తీర్ణం, దిగుబడి తగ్గినప్పటికీ మార్కెట్‌లో వేరుశనగకు ధర పెరగడం లేదు.

మార్కెట్‌కు వచ్చిన వేరుశనగను ఎగబడి మరీ కొనుగోలు చేస్తున్న ప్రజలు

భిక్షం ఆచూకీ లభ్యం

భిక్షం

కేసముద్రం, జనవరి 3 : ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న కుంభమేళాలో తప్పిపోయిన కేసముద్రం విలేజ్ గ్రామానికి చెందిన కాసాని భిక్షం ఆచూకీ లభించింది. ఆయన కొడుకు అయిలయ్య తెలిపిన వివరాల ప్రకారం... ఇనుగుర్తి మండలం అయ్యగారిపల్లి గ్రామానికి చెందిన రాములు ఉత్తరప్రదేశ్‌లో ఐజీగా పని చేస్తున్నారు. భిక్షం కనిపించడం లేదని ఐజీ రాములుకు సమాచారం అందించారు. ఐజీ ఆదేశాల మేరకు అక్కడి పోలీసులు భిక్షం కోసం గాలించారు. ప్రయాగర్‌రాజ్‌కు 150 కిలోమీటర్ల దూరంలో ఉన్న కాశీలో ఆచూకీ లభించడంతో వెంటనే, వరంగల్ కమిషనర్ కార్యాలయానికి, అక్కడి నుంచి కేసముద్రం పోలీసులకు సమాచారం అందించారు. భిక్షంను కాశీ నుంచి కానిస్టేబుల్ వరంగల్‌కు తీసుకురానున్నారు. తన తండ్రి భిక్షం ఆచూకీ కోసం కృషి చేసిన ఐజీ రాములుకు అయిలయ్య కృతజ్ఞతలు తెలిపారు.

భూ పట్టాలు ఇవ్వాలని నిరసన

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 3 : తమకు పట్టాలివ్వాలని కేసముద్ర మండలం నారాయణపురం రైతులు ధరావత్ రవి ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లో కార్యాలయంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. తమ భూములకు పట్టాలివ్వాలని ఏడు సంవత్సరాలుగా అధికారులను వేడుకుంటున్నా పట్టించుకోవడం లేదన్నారు. అదనపు కలెక్టర్ వీరబ్రహ్మచారి వారం రోజుల్లో కమిటీని ఏర్పాటు చేసి, పరిశీలన చేసి పట్టాలు అందజేస్తామని చెప్పడంతో రైతులు నిరసన విరమించారు.

కలెక్టరేట్‌లో నిరసన తెలుపుతున్న నారాయణపురం రైతులు

బిషప్ ఇశ్రాయేలును సన్మానిస్తున్న సంఘం బాధ్యులు

బిషప్ ఇశ్రాయేలుకు సన్మానం

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 3 : గూడూరు మండలం బొద్దుకొండ గ్రామంలోని హోలిఫైర్ మినిస్ట్రీట్ చర్చి సంఘం వ్యవస్థాపకుడు బిషప్ జేవీ ఇశ్రాయేలు తెలంగాణ బిషప్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షుడిగా నియమితులయ్యారు. సోమవారం పట్టణంలోని వారి నివాసంలో సంఘం విశ్వాసులు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BUILDING FOR SALE
★H.No: 2-6-75, Circuit House, Nakalgutta Hanamkonda, Ground floor Bldg, 160.7 Sq.yds, 1000 sqft RCC buildup area, East Facing, 1.15 Cr. Clear tittle, Brokers pls excuse. **Contact: 9949912347, 999896 12347, 63025 53816.**
NTW-000

CHANGE OF NAME
★I, **Seelam Mani Chandana** (NEW NAME), R/O H. No 4-42, Narashimhula Gudem Village, Kusumanchi Mandal, Khammam Dist, 507159 Telangana State, India, changed my name from **Seelam Dimple** (OLD NAME) to **Seelam Mani Chandana** (NEW NAME) for all purposes.
NTW-000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

ప్రతి మాదిగ బిడ్డ తరలిరావాలి

- లక్ష డప్పులు.. వేల గొంతులు ప్రదర్శనను విజయవంతం చేయాలి
- పలువురు నాయకుల పిలుపు.. పోస్టర్ల ఆవిష్కరణ

తొర్రూరు ఫిబ్రవరి 3 : తొర్రూరు పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్ 'లక్ష డప్పులు.. వేల గొంతులు' సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలోని చాంబర్ ఆఫ్ కామర్స్‌లో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రతి మాదిగ యువకుడు తాను సంపాదించిన సొంత డబ్బును కూడబెట్టుకుని, హైదరాబాదుకు వెళ్లి హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, రాంబాబు, మాజీ చైర్మన్ కొమురయ్య, దళితరత్న గుండాల నర్సయ్య, వేల్పుల వెంకన్న, ఎంఈఎఫ్ నాయకులు ఐలయ్య, నాగన్న, పూర్ణ చందర్, ఉపేందర్, మహేందర్, మల్లేశ్ పాల్గొన్నారు.

పెద్దవంగరలో..

పెద్దవంగర, ఫిబ్రవరి 3 : ఈ నెల 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న లక్ష డప్పులు.. వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్యమాదిగ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలోఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చిలుక భిక్షపతి అధ్యక్షతన బీఆర్ఎస్ దళిత నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్గీకరణకు ఐక్యంగా కృషి చేయాలన్నారు. లక్ష డప్పులు.. వేల గొంతుల సభకు ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరు కానున్నారని, మాదిగలు, ఉపకులాల ప్రజలు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకన్న, శ్రీను, జనార్దన్, నారాయణ, యాకయ్య, ఐలయ్య, పరశురాములు, రమేశ్, ఎల్లయ్య పాల్గొన్నారు.

మరిపెడలో..

మరిపెడ : 'లక్ష డప్పులు.. వెయ్యి గొంతులు' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ తాళ్ల ఊకల్ గ్రామ అధ్యక్షుడు తప్పెట్ల వెంకన్న పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని తాళ్ల ఊకల్ గ్రామంలో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 7న హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున కార్యక్రమానికి తరలివచ్చి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తప్పెట్ల మధు, తప్పెట్ల సుధాకర్, తప్పెట్ల సోమయ్య, సీమ వెంకన్న, ఇరుగు సోమయ్య, ఇరుగు లక్ష్మయ్య, మల్లయ్య, జానీ, భిక్షం, మురళి, వెంకటేశ్ పాల్గొన్నారు.

కురవిలో..

కురవి, ఫిబ్రవరి 3 : లక్ష డప్పులు.. వేల గొంతులు సభకు ఇంటికో డప్పుతో కదలిరావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు మిర్యాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట వాల్ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 7న హైదరాబాద్‌లో లక్ష డప్పులు.. వేల గొంతులు కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంపటి శీను, పోలేపాక ఎల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి మేడి ప్రశాంత్, దైద భద్రయ్య, కిన్నెర మల్లయ్య, బొల్లం అనిల్‌కుమార్, కందిపాటి వెంకటేశ్, ఇరుగు వెంకన్న పాల్గొన్నారు.

గార్లలో..

గార్ల, ఫిబ్రవరి 3 : హైదరాబాద్‌లో ఈ నెల 7న నిర్వహించే 'లక్ష డప్పులు.. వేయి గొంతులు' సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకుడు గిన్నారపు మురళి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని కొత్త పోచారం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ కోసం మంద కృష్ణ మాదిగ తలబెట్టిన లక్ష డప్పులు, వేయి గొంతులు కార్యక్రమానికి భారీ సంఖ్యలో తరలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి వెంకన్న, వీరన్న, నర్సయ్య, సామేలు, ప్రశాంత్, వంశీ పాల్గొన్నారు.



లక్ష డప్పులు.. వేల గొంతులు పోస్టర్‌ను ఆవిష్కరించిన సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్

పెద్దవంగర: బీఆర్ఎస్ కార్యాలయంలో దళిత బీఆర్ఎస్ నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న ఐలయ్య

వర్గీకరణకు అసెంబ్లీలో తీర్మానం చేయాలి

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 3 : ఎస్సీ వర్గీకరణకు వెంటనే అసెంబ్లీలో తీర్మానం చేసి, అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు కోండ్ర ఎల్లయ్య డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని కేటీఆర్‌నగర్ కాలనీలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణపై మంద కృష్ణమాదిగ అలుపెరగని ఉద్యమం చేస్తున్నారని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి వెంటనే వర్గీకరణ చేయాలన్నారు. ఈ నెల 7న హైదరాబాద్‌లో నిర్వహించే 'లక్ష డప్పులు, వెయ్యి గొంతులు' మహాసభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పులి శ్రీను, రాధ, సమ్మయ్య, బాలరాజు, ఉపేందర్, నారాయణ పాల్గొన్నారు.

జిల్లా పోలీసులకు పతకాల పంట

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 3 : మూడో తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్- 2025లో జిల్లా పోలీసులకు అనేక పథకాలు వచ్చినట్లు ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ తెలిపారు. మానుకోట జిల్లా పోలీస్‌లు నాలుగు బంగారు, నాలుగు రజత, నాలుగు కాంస్య పథకాలు సాధించినట్లు పేర్కొన్నారు. పోలీస్ క్రీడలు మానసిక ప్రశాంతత, ఐక్యతను పెంపొందించడానికి సహాయ పడుతాయన్నారు.

నేడు సదరం స్లాట్ బుకింగ్

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 3 : అర్హత దివ్యాంగులు నేడు మీ సేవ సెంటర్లలో సదరం స్లాట్ బుకింగ్ చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మధుసూదన్‌రాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ ఆదేశాల మేరకు మీ సేవ సెంటర్లలో మధ్యాహ్నం 12.00 గంటలకు స్లాట్ ప్రారంభమవుతుందన్నారు. స్లాట్ బుక్ చేసిన వారికి వచ్చిన తేదీ ఆధారంగా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌కు హాజరు కావాలన్నారు.

జిల్లా గ్రంథాలయ సిబ్బందికి సన్మానం

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 3 : 2024 సంవత్సరంలో డీఎస్సీలో ఎస్జీటీ ఉపాధ్యాయులుగా నియామకమైన కొందరు సోమవారం జిల్లా గ్రంథాలయంలో సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు జర్పుల వినోద్, నరేశ్, నరసింహా, హేమానాయక్ మాట్లాడుతూ.. గ్రంథాలయంలో సరైన సిబ్బంది లేకున్నా, ఉన్న సిబ్బంది పాఠకులకు ఎలాంటి ఇబ్బందిరాకుండా అన్ని రకాల వసతులు కల్పిస్తూ పుస్తకాలను అందుబాటు ఉంచినట్లు తెలిపారు. విజయేందర్, సీహెచ్ రవి, వీరేందర్, భూలక్ష్మీని ఘనంగా సన్మానించారు.

కస్తూర్బా లో వైద్య శిబిరం

కేసముద్రం : మండలంలోని తిమ్మంపేట కస్తూర్బాలో సోమవారం ఇనుగుర్తి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఇటీవల నలుగురు విద్యార్థినులు అస్వస్థతకు గురైన నేపథ్యంలో విద్యార్థినులకు వైద్య పరీక్షలు చేశారు. ఈ ప్రిన్సిపాల్ సోమలక్ష్మి, డాక్టర్ ప్రవీణ్, వైద్య సిబ్బంది భిక్షపతి, కృష్ణకుమారి, శ్రీనివాస్, వసంత పాల్గొన్నారు.

కార్మికులకు లైసెన్స్ ఇవ్వాలి

కేసముద్రం, జనవరి 3 : హమాలీ కార్మికులకు లైసెన్స్ కార్డులతో పాటు దుస్తులు ఇవ్వాలని ఏఐటీయూసీ మండల కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. ఈ మేరకు సోమవారం మార్కెట్‌లో చైర్మన్ గంట సంజీవరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనర్సయ్య, రాజబోయిన శ్రీను, నరాల యాకయ్య, బానోత్ రాజు, మంచాల శ్రీను, కాసు సతీశ్, నగేశ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కురవి : మండల కేంద్రంలో 11కేవీ లైన్‌కు అడ్డుగా ఉన్న చెట్ల తొలగింపు కారణంగా మంగళవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ శారద తెలిపారు. పెట్రోల్ బంక్, ఆలయ సత్రాలు, గ్రామపంచాయతీ, తహసీల్దార్ కార్యాలయం, ఖమ్మం రోడ్‌లో కరెంటు సరఫరాలో అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

నర్సింహులపేట, ఫిబ్రవరి 3: పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందిన ఘటన సోమవారం మండలంలో జరిగింది. ఎస్సై సురేశ్ కథనం ప్రకారం.. రామన్నగూడెం గ్రామానికి చెందిన జంగం యాదగిరి (62) తాగుడుకు బానిసై వ్యవసాయ పనులకు వెళ్లకపోవడంతోపాటు తరచూ కుటుంబ సభ్యులను ఇబ్బంది పెట్టేవాడు. ఈ నెల 2న మద్యం మత్తులో వ్యవసాయ పొలం వద్ద కలుపు మందు తాగాడు. సాయంత్రం వరకు ఇంటికి రాలేదు. దీంతో భార్య సుశీల, కుమారుడు కౌశిక్ పొలం వద్దకు వెళ్లి పరిశీలించగా, యాదగిరి కిందపడి ఉన్నాడు. వెంటనే 108 వాహనంలో జిల్లా కేంద్రంలో వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు. యాదగిరికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

బావిలో పడి వృద్ధుడు..

దంతాలపల్లి : వ్యవసాయ బావిలో పడి వృద్ధుడు మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో జరిగింది. ఎస్సై రాజు కథనం ప్రకారం.. మరిపెడ మండలం కొత్తూరు గ్రామానికి చెందిన నాగిరెడ్డి రఘునాథం (68) 20ఏండ్ల క్రితం దంతాలపల్లికి వచ్చి కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. కొంతకాలం నుంచి అతడి మానసిక పరిస్థితి సరిగ్గా ఉండడం లేదు. కాగా, సోమవారం గ్రామ శివారులోని ఓ రైతు వ్యవసాయ బావిలో శవమై కనిపించాడు. అతడి కూతురు సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన వైద్యం

చిన్నగూడూరు, ఫిబ్రవరి 3 : ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన వైద్యం అందుతున్నదని వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. మండలంలోని ఉగ్గంపల్లి పీహెచ్‌సీలో సోమవారం అదే గ్రామానికి చెందిన రాజేశ్వరికి నార్మల్ డెలివరీ చేయగా, మగబిడ్డకు జన్మనిచ్చింది. ప్రైవేటు వైద్యశాలలను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోవద్దని, ప్రభుత్వ వైద్యశాలలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సు మాధవి , సిబ్బంది పాల్గొన్నారు.

గంగమ్మ ఆలయానికి విరాళాలు

చిన్నగూడూరు : మండల కేంద్రంలోని గంగమ్మ ఆలయ పునర్నిర్మాణానికి యాదవ సంఘం నాయకులు సోమవారం దాతల నుంచి విరాళాలు సేకరించారు. గ్రామానికి చెందిన పిల్లి వెంకన్న రూ.50 వేలు, సుదగాని నగేశ్ రూ.10వేలు, లింగరాజు రూ.10 వేలు, నగేశ్ రూ.10వేలు, లింగమూర్తి రూ.10వేలు, ప్రభాకర్ రూ.10వేలు అందజేశారు. ఈ సందర్భంగా విరాళం అందించిన వారికి సంఘం నాయకులు వెంకన్న, నర్సయ్య, వీరన్న, యలమంద కృతజ్ఞతలు తెలిపారు.

అంతర్జాతీయ కరాటేలో విద్యార్థుల ప్రతిభ

మహబూబాబాద్ రూరల్: ముంబైలోని ప్రియదర్శిని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మానుకోట విద్యార్థులు బంగారు, వెండి పతకాలు సాధించినట్లు కరాటే అకాడమీ చైర్మన్ వీరూనాయక్ సోమవారం తెలిపారు. బ్లాక్ బెల్ట్ సీనియర్ స్పారింగ్ విభాగంలో శ్రీరామ్ బంగారు పథకం, జూనియర్ విభాగంలో సిద్దార్థ బంగారు పథకం, సీనియర్ కలర్ బెల్ట్ విభాగంలో జగదీశ్, అభిరామ్, రిసిక్‌వర్మ బంగారు పతకాలు సాధించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర షోటోకాన్ కరాటే అకాడమీ అధ